కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- రోడ్‌షోను విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, ఏప్రిల్ 26: అసెంబ్లీ ఎన్నికలకు ముందు బూటకపు హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత మాట తప్పిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక మోసం చేశారని ఆరోపించారు. నీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కనీసం మందలించే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. రైతు బంధు ఇస్తానని రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను తెలంగాణ ప్రజలు నమ్మి మోసపోయ్యారని, పార్లమెంట్ ఎన్నికల్లో అది పునారావృతం కాదన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ఆగస్టు 15 నాటికి రూ. 2లక్షల రైతు రుణమాఫి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేస్తున్నాడని, ఇకపై కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించనున్న రోడ్ షోకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ ఎంపీ పుట్టా రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, భాస్కర్‌రావు, విండో డైరెక్టర్ శేఖర్, ఎడ్మవెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జోగయ్య, తిర్మల్ రావు, నిరంజన్, ఆర్కే గౌడ్, శ్రీను, ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

- రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

పార్టీలప్రతినిధులతో మాట్లాడుతున్నరి టర్నింగ్‌అధి కారిఉ దయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 26: జిల్లాలో ప్రతి ఓటర్‌కు ఓటరు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు 92 ఏర్పాటు చేశామని, ప్రతి ఓటర్‌కు ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తామని, స్లిప్పుల పంపిణీ కార్యక్రమం ఈనెల 25 నుంచి చేయాలన్నారు. ఓటర్ల సమాచార స్లిప్పులు పంపిణీని సంబంధిత తాసీల్దారులు పర్యవేక్షణలో బీఎల్‌వోల ద్వారా పంపిణీ చేసేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని వివరించారు. హోం ఓటింగ్ ప్రక్రియను ఆయా నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు పోస్టల్ ఓటింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, ఆమోద వివరాలను అందజేస్తామని, సోమవారం నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం బ్యాలెట్ రూపకల్పన చేస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు అంశాల సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వివిధ ఎన్నికల అంశాలను నివృత్తి చేశారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగించేందుకు ఆయా పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జాకీర్ అలీ, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుడు రుచేష్ జైవన్ని సమక్షంలో పార్లమెంట్‌పరిధిలోని ఏడు నియోజకవర్గాల వారీగా ర్యాండమైజేషన్ రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ పూర్తి చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా 1090 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1089 ఓపీవో, 150 మంది మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల విధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేశ్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో రూ.60 వేలు స్వాధీనం

పట్టుబడిన నగదుతో ఎస్సై రాజశేఖర్

చారకొండ, ఏప్రిల్ 26: చారకొండ టోల్ గేట వద్ద శుక్రవారం ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన అశోక్ కారును తనిఖీ చేయగా రూ.60 వేల నగదు పట్టుబడింది. కాగా అశోక్ జ్యూవెలర్స్ కొనుగోలు కోసం హైదరాబాద్‌కు వెళ్తునట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో జిల్లా గ్రీవెన్స్ కమిటీకి పంపింగించినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ హరిలాల్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

బైక్ పైనుంచి పడి ఆశ కార్యకర్త మృతి

లీలావతి(ఫైల్)

లింగాల, ఏప్రిల్ 26 : బైక్ పైనుంచి పడి చికిత్స పొందుతు ఆశవర్కర్ మృతి చెందిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం మేరకు మండల కేంద్రానికి చెందిన లీలావతి (55) ఆశవర్కర్ గురువారం గ్రామానికి చెందిన ఓ గర్భిణీ ప్రసవం కోసం స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించగా అక్కడ ప్రసవం కాకపోవడంతో అక్కడ నుంచి జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానకు తరలించగా మగ బిడ్డకు జన్మనివ్వగా తల్లి బిడ్డా సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. రాత్రి తిరుగు ప్రయాణంలో లింగాలకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా నాగర్‌కర్నూల్ దాటుతుండగా బస్‌డిపో సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడడంతో తలకు బలమైన గాయలవగా హుటాహుటిన ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతు మృతి చెందినట్లు తెలిపారు. భర్త లక్ష్మణాచారి, కుతూరు, కుమారుడు ఉన్నారు.

మంత్రి జూపల్లిని బర్తరఫ్ చేయాలి

- ఎంపీగా గెలిపిస్తే ప్రజా సమస్యలపై పోరాడుతా
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కోడేరు, ఏప్రిల్ 26 : గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బులు పంపిణీ చేసినా కూడా కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు వచ్చాయని మాట్లాడిన ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రభుత్వం తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గడిచిన శాసనసభ ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు పంపిణీ చేసినా ఓట్లు ఎందుకు తక్కువ వచ్చాయని కొందరు నాయకులు డబ్బులను దండుకున్నారని బహిరంగంగా మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా తనను గెలిపిస్తే దశాబ్దాలుగా ఈప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కళ్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కాంగ్రెస్ పాలన అరాచకంగా ఉందని, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. విభజన హామీలను నెరవేర్చని బీజేపీ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగం రద్దు అవుతుందని రాజ్యాంగం రద్దయితే రిజర్వేషన్లు కోల్పోతామని అందుకే బీజేపీకి ఓట్లు వేయొద్దని సూచించారు. ఓటు అనే ఆయుధం జీవితాన్ని మారుస్తుందని గతంలో కేసీఆర్‌కు ఓటు వేస్తే రాష్ట్రంలో వెయ్యి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయించారని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత అంసెబ్లీ ఎన్నికల్లో ప్రజలు అబద్ధాలను నమ్మి ఓట్లు వేసి మోసపోయారని ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత ప్రయాణం తప్పితే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏఒక్కటీ అమలు చేయలేదన్నారు. ప్రజాసంక్షమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ఈఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జి అంజనేయులుగౌడ్, పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జి అభిలాష్‌రావు, దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 26: కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ గుండాలు బీఆర్ఎస్ నాయకులపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్నకారు పాముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వేమిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డిని కర్రలతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈమేరకు శుక్రవారం నాగర్‌కర్నూల్ దవాఖానలో చికిత్స పొందుతున్న అతడిని మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డితోపాటు, ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. అనంతరం బాధితుడితో కలిసి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో సామాన్యులకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. నిందితులను పోలీసులు తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు ఎవరు భయపడొద్దన్న ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలకు తాము అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వీరి వెంట నాయకులు అభిలాశ్‌రావు ఉన్నారు.

సీఈఐఆర్‌తో సెల్‌ఫోన్ల అడ్రస్ గుర్తింపు

- 52 మంది బాధితులకు అందజేత
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

బాధితురాలికిసెల్ ఫోన్‌అం దజేస్తున్న ఎస్పీ

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 26 : కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) విధానం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో పొగొట్టుకున్న 52 మంది బాధితులకు శుక్రవారం సెల్‌ఫోన్లను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలోని 22 పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోయిన 466 మొబైల్ ఫోన్లను ట్రేస్‌ఔట్ చేసి 52మంది బాధితులకు అందజేశామన్నారు. ఇంకా దాదాపు 100 ఫోన్ల వరకు ఇతర రాష్ట్రాల్లో ట్రేస్‌లో ఉన్నాయని, వాటిని కూడా రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తామన్నారు. మిస్సింగ్ ఫోన్ల ట్రేస్‌ఔట్‌కి కృషి చేసిన ఐటీ కోర్ సిబ్బంది విక్రమ్ టీమ్‌ను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఓంనగర్ కాలనీలోకి చెందిన విజయలక్ష్మి ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో రెండో ర్యాంక్ సాధించడం అభినందనీయమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ రామకృష్ణారావు కూతురు విజయలక్ష్మి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 440కి గా నూ 437 మార్కులు సాధించి రాష్ట్రంలో నే రెండో స్థానంలో నిలిచింది. ఈ మేరకు శుక్రవారం విద్యార్థినిని ఎస్పీ, అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ ప్రశంసించి స న్మానించారు. ముున్ముందు మంచి భవిష్య త్ నిర్మాణానికి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు.

ఆక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

- ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, ఏప్రిల్ 26 : మండలంలోని కొండూరు, పెంట్లవెల్లి గ్రామాలతోపాటు జటప్రోల్ గ్రామ సమీపంలోని కృష్ణానదీ తీరం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని పెంట్లవెల్లి ఎస్సై రామన్‌గౌడ్ హెచ్చరించారు. కొండూరు గ్రామ సమీపంలోని వాగు నుంచి కొందరు రాత్రి వేళల్లో ఇసుకను ఆక్రమంగా తరలిస్తున్నారన్న విషయం తెలియడంతో గురువారం రాత్రి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకోవడంతో అక్కడి నుంచి ఇసుక మాఫియా దళారులు పరారయ్యారని అట్టి వారి చర్యలు తప్పవన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఎవరైన ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కుక్కదాడిలో పలువురికి గాయాలు

వృద్ధుడు, చిన్నారి కాలికి గాయమైన దృశ్యం

అచ్చంపేట/అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 26 : పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ, టీచర్స్ కాలనీల్లో కుక్కదాడిలో పలువురు గాయపడ్డారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కాలనీల్లో ఓ వీధికుక్క స్వైరవిహారం చేసి కనిపించిన వారిపై దాడిచేసి గాయపర్చినట్లు స్థానికులు తెలిపారు. కుక్క దాదాపు పది మందికి పైగా గాయపర్చినట్లు తెలిపారు. ఓ బాలుడి కాలుపై కరిచి గాయపర్చినట్లు తెలిపారు. గాయపడిన వారు దవాఖానకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నట్లు తెలిపారు. కుక్కల స్వేరవిహారంతో కాలనీవాసులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు వీధి కుక్కలు లేకుండా చూడాలని కోరారు.

ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించాలి: మాజీ మంత్రి నాగం

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో గళం విప్పే శక్తి ఒక్క బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికే ఉందని, గారడీలను ప్రజలను మోసం చేసే పార్టీలను ఓడించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆర్ఎస్‌పీ గెలిస్తే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్లు ఐదు మోటర్లను బిగించే విధంగా రాష్ట్ర పాలకులపై ఒత్తిడి తీసుకువస్తానని వివరించారు. మంత్రి జూపల్లి కక్కుర్తి వల్లే కేఎల్ఐలో ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు. చెరువులు కాల్వలు ఎండిపోతున్న ఎమ్మెల్యేలు, మంత్రులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలనపై అవగాహన లేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజలు కారు గుర్తుకు ఓటువేసి ప్రజల గొంతుకను పార్లమెంట్‌లో వినిపించేవిధంగా తీర్పు ఇవ్వాలని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు అర్థం రవి, బాలగౌడ్, పాండు, లక్ష్మయ్య, వెంకటస్వామి, రాజు, పాషా, సంతోష్, బీముడు, సత్యం, సుల్తాన్, అర్జునయ్య పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న అంబలికేంద్రం

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

గువ్వలను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు

అచ్చంపేట, ఏప్రిల్ 26 : వేసవిలో అంబలికేంద్రాలు పేదల ఆకలి తీరుస్తాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంబలికేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించి కొద్దిసేపు అంబలి పోశారు. ఈ సందర్భంగా ప్రతిఏడాది వేసవిలో అంబలికేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందించడంతో రక్షిత మహిళా సొసైటీ సభ్యులను అభినందించారు. తనవంతుగా రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు జయమ్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతు మార్కెట్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో..

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 26 : అచ్చంపేట పట్టణంలోని రైతు మార్కెట్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం గోల్డెన్ జూబ్లీ మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు జీ.సుధాకర్ తెలిపారు. గోల్డన్ జుబ్లీ సందర్భంగా గ్రెన్స్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన భవనాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయనను కమిటీ సభ్యులు సన్మానించారు. అదేవిధంగా పట్టణంలో అచ్చంపేట కెమిస్ట్ అండ్ మెడికల్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గువ్వల బాలరాజు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి చంద్రుడు, మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, చంద్రకుమార్, శ్యాంసుందర్, రామకృష్ణ, మెడికల్ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు అమీనొద్దీన్, సెక్రటరీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వంగూరు, ఏప్రిల్ 26: మండలంలోని చౌదర్‌పల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మొగులయ్య తండ్రి లాలయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చౌదర్‌పల్లి గ్రామానికి వచ్చి లాలయ్య మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గణేశ్

కల్వకుర్తి, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గణేశ్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా కేసీఆర్ శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లకు హాజరవుతున్నారని చెప్పారు. రోడ్‌షోకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపే వరకు బీఆర్ఎస్ శ్రేణులు విశ్రమించవద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు విష్ణు, నరేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షోకు తరలిరావాలి

వంగూరు, ఏప్రిల్ 26: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేనేపల్లి గణేశ్‌రావు శుక్రవారం ప్రకటనలో బీఆర్ఎస్ శ్రేణులను కోరారు. ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

శ్రీనివాస రామానుజన్‌కు ఘననివాళి

నివాళులర్పిస్తున్న నాయకులు

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 26 : పట్టణంలోని శుక్రవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు స్థానిక శ్రీలక్ష్మి ఫొటో స్టూడియోలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు కట్టా శ్రీనివాసులు, కుమార్, నాంచారిగౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

మందు బాబులకు అడ్డాగా మోడల్ హైస్కూల్

పాఠశాలఆ వరణలోప డేసినమ ద్యంబాటిళ్లు

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 26 : పట్టణంలోని 5వ వార్డులో గల జిల్లా పరిషత్ మోడల్ ఉన్నత పాఠశాల రాత్రి వేళ మందు బాబులకు అడ్డగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు కాంపౌండ్ లేకపోవడంతో మందు బాబులు సాయంత్రం కాగానే దర్జాగా అక్కడికి చేరుకొని మద్యం తాగి ఖాళీ సీసాలను పాఠశాల ఆవరణలో విచ్చలవిడిగా పడేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడంటున్నారు. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని ఎన్నోమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేదన్నారు.

రాత్రి వేళ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తే మందు బాబుల ఆగడాలను అరికట్ట వచ్చంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రోడ్‌షోను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 26 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన బస్సు యాత్ర శనివారం సాయంత్రం నాగర్‌కర్నూల్‌కు రానున్నరని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై కేసీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్ధతుగా జిల్లా కేంద్రంలోని మాజీ సీఎం కేసీఆర్